# ప్రజాజ్యోతి

**నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి**

సోమవారం । 25 । మార్చి । 2024 పేజీలు: 5


## ఆలేరులో కామ దహనం



మూడో వార్డులో కామ దహనం చేస్తున్న కౌన్సిలర్ బేతి రాములు

ఆలేరు, మార్చి 24, (ప్రజాజ్యోతి): హెూలీ పండుగకు ఒక రోజు ముందు నిర్వహించే కామ దహనం ఆదివారం ఆలేరు పట్టణంలో మూడో వార్డులో కౌన్సిలర్ బేతి రాములు ఆధ్వర్యంలో కామ దహనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ ఇంటిలో ఉన్న పాత సామాన్లను తెచ్చి అగ్ని మంటలలో వేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు శేఖర్, ఎల్లయ్య, శ్యాం, సుధాకర్, పవన్, నరేష్, రాజేశ్వర్, లక్ష్మణ్, పరంధామ్, దేవి, వేణు, నర్సింలు, నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రంగులు విరబూసింది ఎక్కడ



పేదరికంతో మోడువారిన
మా బతుకుల్లో
రంగులు వెలిసిపోవడం తప్ప
విరబూసింది ఎక్కడ..?

ఆశల ఇంద్రధనస్సు కోసం
నిత్యం ఆరాటపడటమే తప్ప
అది అంది.. మా కలలు
సాకారమయ్యింది ఎప్పుడు..?

బంగారు బాట కోసం
ముళ్ళు, రాళ్లు ఏరడం తప్ప
ఆ దారెంట నడిచే అవకాశం
వచ్చిందెప్పుడు..?
మా బతుకుల్లో రంగులు
విరబూసిందెక్కడ...?

మీ కోశాగారానికి,
ధాన్యపు గరిశెలకు
కాపు కాయడమే తప్ప
యజమానిగా మేము
వాటిని అనుభవించిందెప్పుడు..?

మీ అధికార పీఠాన్ని
మా భుజాలపై మోయడం తప్ప
మా ఉనికి కోసం
మేము ఐక్యమయ్యింది ఎన్నడు..?
మా బతుకుల్లో
రంగులు విరబూసిందెక్కడ..?

మీ పిల్లలకు బంగారు పళ్ళెంలో
తినిపించడం తప్ప
మా చంటి పిల్లలకు
మెతుకు కూడా అందనితీరుపై
మీరు ఆలోచించిందెన్నడు..?

మా చేత రూపుదిద్దుకున్న
ఆకాశహార్మ్యాల్లో నివసించడం తప్ప
చిరు జల్లుకే మా గుడిసెలు తడిసి
ముద్దయితే
దాపుగా వచ్చి మీరు నిలబడిందెప్పుడు..?
మా బతుకుల్లో రంగులు
విరబూసిందెక్కడ..?

మీరనుకునే ఓటు వేసే యంత్రాలే
అధికారాన్ని చెలాయించిన రోజున..
కోశాగారాలకు, ధాన్యపు గరిశెలకు
కాపాలదారే
యజమానిగా నిలిచిన రోజున..
బంగారు బాటలో
రాజు,పేద కలిసి నడిచిన రోజున..
మీ అధికార పీఠాన్ని మోసిన భుజాలే
ఉనికి కోసం భుజం, భుజం కలిపి
సాగిన రోజున...
అన్నార్తులు..ఆకలికేకలు లేని
కూడు, గూడు, గుడ్డ అందరికీ అంది
సమసమాజం అవిష్కృతమైన రోజున
అప్పుడు..
అప్పుడు కదా..
మా బతుకులు రంగులమయం అయ్యేది,
మా జీవితాల్లో వెలుగుపూలు పూసేది.


– భానుతేజ, చిట్యాల
98484 32653.

( హెూలీ సందర్భంగా.. )

## భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్‌కు

# వెన్ను దన్ను..

2023 అసెంబ్లీ ఎన్నికల్లో...
భువనగిరి పార్లమెంటు పరిధిలో 8.07 లక్షల ఓట్లు కొల్లగొట్టిన కాంగ్రెస్...
5.60 లక్షల ఓట్లు సాధించిన బిఆర్ఎస్...
74 వేల ఓట్లకే పరిమితమైన బిజెపి...
పార్లమెంట్ పరిధిలో 2.47 లక్షల ఓట్లు ఆదిక్యం సాధించిన కాంగ్రెస్



సంస్థాన్ నారాయణపురం, మార్చి 24, (ప్రజాజ్యోతి) : భువనగిరి పార్లమెంటు స్థానం కాంగ్రెస్ పార్టీ కి పెట్టని కోటగా మారిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్ల సునామీనే సృష్టించిందని చెప్పవచ్చు. ఆ సునామీ లో బిఆర్ఎస్, బిజెపి, ఇతర పార్టీలు కొట్టుకుపోయాయి. అన్ని పార్టీల ఓట్లు కలిసి కూడా కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్ల దరిదాపుల్లోకి కూడా రాలేకపోయాయి. గత ఎన్నికల్లో నామ మాత్రపు పోటీ కూడా ఇవ్వని బిజెపి పార్టీ త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో గెలుస్తామని ప్రకటించడం అత్యాశే అవుతుందేమోనని రాజకీయ నాయకులు భావిస్తున్నారు. గత నాలుగు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు ..మిగతా 2లో

## ఆధారాలు తప్పనిసరిగా ఉండాల్సిందే.. 2

ఎస్ఐ పెరిక రవీందర్



## తొగర్రాయి శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

కోదాడ టౌన్ మార్చి 24 ( ప్రజా జ్యోతి): కోదాడ మండలం, తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు ఉదయం స్వామివారికి నవ కలశ స్నపనం పంచామృత అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం జరిపి 9 కళాశాలలో ..మిగతా 2లో



# భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్‌కు వెన్ను దన్ను..




మొదటి పేజీ తరువాయి...

పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏకంగా 8, 07,279 ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు వెన్నుదన్నుగా నిలిచారు. బిఆర్ఎస్ పార్టీ 5,60,002 ఓట్లు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇక బిజెపి పార్టీ కేవలం 74,782 మాత్రమే సాధించి నామమాత్రంగానే పోటీలో నిలిచింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఏకంగా 2.47 ఓట్ల ఆధిక్యతను సాధించింది. అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో కేవలం జనగామ అసెంబ్లీ స్థానంలోనే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పళ్ళ రాజేశ్వర్ రెడ్డి 15వేల మెజారిటీతో గెలిచారు. మిగిలిన ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే భారీ మెజారిటీతో గెలిచి తమ పట్టును నిలుపుకున్నారు. మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 1, 19, 624 ఓట్లను సాధించగా, భువనగిరిలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి 1,02,742 ఓట్లను సాధించారు. ఆలేరులో బీర్ల ఐలయ్య 1,22,140 ఓట్లు, ఇబ్రహీంపట్నంలో మల్ రెడ్డి రంగారెడ్డి 1,26,506 ఓట్లు, తుంగతుర్తి లో మందుల సామేలు 1,29, 535 ఓట్లు, నకిరేకల్లో వేముల వీరేశం 1,33,540 ఓట్లను సాధించారు. జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి 83,192 ఓట్లను సాధించగలిగారు. ద్వితీయ స్థానంలో నిలిచిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎవరు కూడా లక్ష ఓట్లను సాధించలేకపోయారు.

**2008లో భువనగిరి పార్లమెంట్ ఏర్పాటు...**

నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2008లో భువనగిరి పేరుతో పార్లమెంటు స్థానం ఏర్పాటయింది. 2009లో జరిగిన మొదటిసారి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 5,04,103 ఓట్లను సాధించి సిపిఎం అభ్యర్థి నోముల నరసింహయ్య పై గెలుపొందారు. అప్పట్లో ఉమ్మడి అభ్యర్థిగా నిలిచిన నోముల నరసింహయ్యకు 3.64 లక్షల ఓట్లు మాత్రమే పోలయ్యాయి. 2014లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 4,17,751 ఓట్లను సాధించగా, బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన బూర నర్సయ్య గౌడ్ 4,48,245 ఓట్లను సాధించి 30 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2019 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి 5,32,795 ఓట్లను సాధించి బిఆర్ఎస్ అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ పై 5,119 ఓట్లతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలుపొందారు. ఆ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ 5,27,576 ఓట్లను సాధించగలిగారు. ఇక బిజెపి అభ్యర్థి పి శ్యాంసుందర్ రావు కేవలం 65,451 ఓట్లను మాత్రమే సాధించగలిగారు. భువనగిరి పార్లమెంటుకు మూడుసార్లు ఎన్నికలు జరగగా రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ, ఒకసారి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. బిజెపి పార్టీ భువనగిరి పార్లమెంటు పరిధిలో అనుకున్నంత ఓట్లు ఎప్పుడు సాధించలేకపోయింది. ప్రస్తుతం జరిగే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించడం అంత సులభం కాదని రాజకీయ నాయకులు, ప్రజలు భావిస్తున్నారు.



## ఆధారాలు తప్పనిసరిగా ఉండాల్సిందే..

ఎస్ఐ పెరిక రవీందర్

పెన్ పహాడ్ మండలం మార్చి 24 (ప్రజా జ్యోతి): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు అధికారులు పెన్పహాడ్ మండలంలో ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు జిల్లాలోని నాలుగు శాసనసభ నియోజకవర్గాలలో పోలీస్ ఫ్లేయింగ్ స్కార్డులు సర్వే లైన్ బృందాలు నిత్యం సోదాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పెన్ పహాడ్ మండలంలో కట్టుదిట్టంగా తనిఖీలు నిర్వహిస్తూ తున్న ఎస్సై పెరిక రవీందర్ మాట్లాడుతూ, యాభై వేల రూపాయలకు మించి నగదు, బంగారం వెండి ఇతర విలువైన వస్తువులు తీసుకెళ్తే తగిన ఆధారాలు చూపకుంటే వెంటనే స్వాధీనం చేసుకుంటామని అన్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం వస్తువులకు ను కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని. ఆధారాలు తీసుకొచ్చి కమిటీ చూపితే అధికారులు పరిశీలించి తిరిగి సొత్తును అందిస్తారని ఆయన తెలిపినారు. వాహనాల తనిఖీలతో పాటు అంతర్రాష్ట్ర జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద తనిఖీలు చేస్తున్నారని జిల్లా ప్రజలు లోక్ సభ ఎన్నికల నియమాలను అనుసరించి పెద్ద మొత్తంలో నగదు విలువైన వస్తువులు తరలించేవారు. తప్పకుండా తగిన ఆధారాలు వెంట తీసుకెళ్లాలని , పల్లెల్లో ఎటువంటి అనుమతులు లేకుండా బెల్టు షాపులలో మద్యం అమ్మే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలియజేశారు.

**తొగర్రాయి శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి**

## వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

మొదటి పేజీ తరువాయి...

పంచామృతాలు, పవిత్ర నదీ జలాలు సుగంధ ద్రవ్యాలు నింపి స్వామివారి ఉత్సవమూర్తులకు మూల మూర్తులకు అభిషేకము జరిపారు.

వేద పండితులు నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణ ఆచార్య, దేవాలయ అర్చకులు ముడుంబ విష్ణువర్ధన ఆచార్య, గ్రామ పురోహితులు రాకేష్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. అభిషేకం తరువాత స్వామివారికి దేవాలయ ధర్మకర్తలు యాదా శ్రీనివాసరావు - జ్యోతి దంపతులు నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంత్రం దీక్షాధారణ అంకురార్పణ ధ్వజపట ఆదివాసము తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. రేపు హెూలీ పౌర్ణమి రాత్రి స్వామి వారి తిరు కల్యాణ మహెూత్సవం జరగనున్నది.

ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు - సంధ్య, నందుల శాస్త్రి, హనుమంతరావు, కమిటీ, శ్రీధర్, లక్ష్మీ నరసింహారావు, సభ్యులు ఏడుకొండలు, సింగరయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





## ఆలేరు పూర్వ జెసిజె కోర్టు జడ్జి మణికంఠ ఆకస్మిక మృతి

ఆలేరు, మార్చి 24,(ప్రజాజ్యోతి): ఆలేరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గా విధులు నిర్వహించిన ఏ మణికంఠ హైదరాబాదులో ఆకస్మికంగా మృతి చెందారు. ఆలేరు జూనియర్ సివిల్ కోర్టుకు రెండవ జడ్జిగా విధులు నిర్వహిస్తూ బదిలీలలో భాగంగా నాంపల్లి ఎక్సైజ్ కోర్టు మెజిస్ట్రేట్ గా విధులు నిర్వహిస్తున్న మణికంఠ ఆకస్మికంగా మృతి చెందడం పట్ల భువనగిరి, ఆలేరు బార్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర సంతాపం తెలిపారు. చిన్న వయసులోనే మృతి చెందడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ ఆలేరులో మెజిస్ట్రేట్ గా తక్కువ కాలంలోనే అందరి అభిమానం చూరగొన్న మణికంఠ మృతి ఇక్కడి అడ్వకేట్లను ఎంతగానో కలిచి వేసింది.



## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పాడపంగి సైదులు పుట్టినరోజు వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 24(ప్రజాజ్యోతి):సూర్యా పేట జిల్లాలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పొడపంగి సైదులు పుట్టినరోజు వేడుకలు ఆదివారం స్థానిక 18 వార్డ్ సుందరయ్య నగర్ లో తన అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి,జిల్లా కేంద్రంలోని ఆలేటి ఆటం వరల్డ్ లో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పొడపంగి సైదులు మాట్లాడుతూ తనకు పరోక్షంగా ప్రత్యక్షంగా సోషల్ మీడియా ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞత లు తెలిపారు. అంతకుముందు సుందరయ్య నగర్ లో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో తన అభిమానులు కార్యకర్తలు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు జరుపుటకు నిర్ణయం



నాంపల్లి, మార్చి,24(ప్రజా జ్యోతి):మండలంలోని కేతపల్లి గ్రామంలో గతంలో శ్రీరామనవమి జాతర సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి గుట్ట వద్ద రథోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించేవారు. అనంతరం రథాన్ని గుట్ట వద్ద ఉంచడంతో తరువాత మూడు నెలలు అనంతరం గ్రామ ప్రజలు రథాన్ని పక్కకు లాగే సందర్భంలో పైన ఉన్న విద్యుత్ వైర్లు రథానికి తగిలి ముగ్గురు వ్యక్తులు మరణించిన విషయం తెలిసిందే. అప్పటినుండి గత రెండు సంవత్సరాలుగా అక్కడ జాతర బ్రహ్మోత్సవాలు గ్రామ ప్రజలు నిర్వహించలేదు. ఈ సంవత్సరం ఏప్రిల్ 17న శ్రీరామనవమి సందర్భంగా జాతర బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుపుటకై గ్రామ ప్రజలు ఒక నిర్ణయం తీసుకొని గ్రామ పెద్దలు అన్ని రాజకీయ పార్టీల నాయకులు మరియు అన్ని కులాల వారు ఆదివారం ఉదయం శ్రీ దయానంద గిరి స్వామీజీని,గుట్ట వద్దకు తీసుకువచ్చి వారికి జరిగిన సంఘటన వివరించి జరగబోయే కార్యక్రమాల గురించి స్వామీజీ మాటలలో గ్రామ ప్రజలకు వివరించి శ్రీరామ నవమికి ముత్యాలమ్మ విగ్రహాలు ప్రతిష్టాపన మరియు యాగాలు పూజలు మరియు రథోత్సవ కార్యక్రమాలను మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించాలని వారు తెలిపారు. కేతపల్లిలో ప్రతి ఇంట్లో 11 రోజులపాటు శ్రీరామ కలశంతో ఉదయం దీపారాధన చేయాలని ప్రతి ఒక్కరూ రాముల వారి గుడిని శుద్ధిచేసి గ్రామ ప్రజలకు స్వామివారి కృప ఉండేలా కార్యక్రమం నిర్వహిద్దామని గ్రామ ప్రజలు నిర్వహించుటకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి దాతలు కూడా ముందు రావాలని గ్రామ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో కేతపల్లి గ్రామ పెద్దలు కర్నాటి వెంకయ్య, నంబూరి మధుసూదన్ రావు, కర్నాటి రామారావు, కోరే యాదయ్య, పగిల్ల ఈదయ్య, ఎడ్ల అంజయ్య, ఎడ్ల కృష్ణయ్య, రేగోజు చంద్రమౌళి, ఉగ్గపల్లి గిరి, వడ్లకొండ శంకర్, వడ్లకొండ రమేష్, పెరికేటి జగన్, ఎడ్ల గిరి, వడ్లకొండ ప్రవీణ్, పెరికేటి రమేష్, పుట్ట నాగయ్య, రజబోయిన వెంకటయ్య, దండగ లింగయ్య, దండగ శంకరయ్య, ఎడ్ల రాములు, పిల్లి పెద్ద ఎల్లయ్య, రాజబోయిన శ్రీరాములు, వడ్లకొండ భీమయ్య, రాజబోయిన హనుమంతు, రాజబోయిన వేలాద్రి, దాసరి రమేష్, రేగోజు విగ్నేష్, కోరె వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు



## బిజెపి ప్రధాన కార్యదర్శికి జర్నలిస్టుల ఫోరం సన్మానం

రాజపేట మార్చి 24 (ప్రజా జ్యోతి) రాజపేట మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా నాల్గవసారి ఎంపికైన గవ్వల సిద్ధేశ్వర్ ను సత్కరించి అభినందించారు. సందర్భంగా చేనేత శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం గౌరవాధ్యక్షులు పెంట రమేష్, అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింలు, కార్యదర్శి భూపతి శ్రీనివాస్, కోశాధికారి కనకుంట్ల శేఖర్, ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య, సంయుక్త కార్యదర్శి చిన్నం బాలరాజు, ప్రెస్ ఫోటోగ్రాఫర్ బిర్రు శ్రీనివాసులు తదితరులున్నారు.



## జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ఆర్థిక సాయం

రాజాపేట, మార్చి 24 (ప్రజా జ్యోతి): రాజపేట మండలంలోని జాల గ్రామానికి చెందిన కేశపురం లత అనారోగ్యంతో మృతి చెందిందగా ఆదివారం ఈ విషయం తెలుసుకున్న జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ సభ్యులు మృతురాలి కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ద్వారా పేదింటికి సాయం అందించిన ఫౌండేషన్ సభ్యులను గ్రామస్తులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ ద్వారా ఆపదలో ఉన్న పేదలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మన్నే మల్లయ్య, మిషన్ భగీరథ మన్నె కిష్టయ్య రాష్ట్ర మాల మహానాడు పాల్గొన్నారు.

## దేవాలయం ముందు ఉన్న మాంసాహార దుకాణాలను వెంటనే మూసివేయాలి

నార్కట్ పల్లి మార్చి 24( ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయం ముందు ఉన్న కూరగాయల అంగడి స్థలంలో అక్రమంగా నిర్వహిస్తున్న మాంసాహార దుకాణాలను వెంటనే మూసివేయాలని వెంటనే మూసివేసి భక్తుల మనోభావాలకు భంగం కలగకుండా సంబంధిత అధికారులైన నార్కట్పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి, స్థానిక ఎస్సైలకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం గుడులకు, బడులకు, మసీదులకు గురుద్వారాలకు, కనీసం 150 మీటర్ల లోపు మాంసాహార దుకాణాలు, మద్యపాన దుకాణం ఉండకూడదని తెలిపారు. ఈ నిబంధన మేరకు గత రెండు నెలల క్రితమే అధికారులు నోటీసులు వారి ఆదేశాలను పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. సదరు దుకాణాలను గ్రామపంచాయతీకి సంబంధించిన స్థలంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఎవరు పట్టించుకోలేదని వారు ఆరోపించారు. లేదంటే గ్రామపంచాయతీ ముందు ప్రజల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. రాజకీయాలకతీతంగా అందరూ కలిసి పోరాడాలని వారు పిలుపునిచ్చారు.

## ఆర్ఎంపిల వర్కింగ్ ప్రెసిడెంట్గా మండవ శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



మునగాల మార్చి 24 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలో జరిగిన ఆర్.ఎం.పి అండ్ పిఎంపి సదస్సు కు ముఖ్య అతిథిగా పాల్గొన్న సూర్యాపేట జిల్లా ఆర్ఎంపి పి.ఎం.పి అధ్యక్షులు పొనుగోటి భుజంగరావు గారు మాట్లాడుతూ అందరూ ఐక్యంగా కలిసిమెలిసి పనిచేయాలని కార్యక్రమంలో మునగాల మండల అధ్యక్షులు ఎరుకల శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో మునగాల మండల ఆర్.ఎం.పి వర్కింగ్ ప్రెసిడెంట్ గా శ్రీనివాస్ గౌడ్ ను నియమించినారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంలోనిఎపెక్స్ హాస్పిటల్ మరియు శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సీజనల్ వ్యాధుల గురించి వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతగాని రవిబాబు, నేరేడుచర్ల మండల అధ్యక్షులు ఉపేంద్ర ప్రసాద్ , కోదాడ మండల అధ్యక్షులు శ్రీను , మరియు మండల ఆర్ఎంపి ఎస్ కే జానీ , ఆదినారాయణ ,అనిల్ గౌడ్ గారు ఖాదర్, చారి , శివ గౌడ్, నాగరాజు గౌడ్ , కాజా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రఫీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు పాల్గొన్న జర్నలిస్ట్ నాయకులు

భువనగిరి,మార్చ్ 24 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ సీనియర్ జర్నలిస్టు కిరణాలు స్టాఫ్ రిపోర్టర్ ,మైనార్టీ జర్నలిస్ట్ ఫెడరేషన్ ,రాష్ట్ర నాయకులు ఎండీ,రఫీ ఆధ్వర్యంలో వారి నివాసం లో ముస్లిం మైనారిటీ లకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది.ఇఫ్తార్ విందులో మైనార్టీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ తెలంగాణ, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానుర్ మరియు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఫీ మాట్లా డుతూ,ప్రతి సంవత్సరం లాగా ఈ సారి కూడ పవిత్ర రంజాన్, మాసం ఉపవాస దీక్షల సందర్భంగా,ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అలాగే ప్రత్యేక ప్రార్ధనల,అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.అలాగే రాష్ట్ర ప్రజలపై అల్లాహ్ దీవెనలు ఉండాలని కోరుకోవడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుఎండీఖాజా ఫసిద్దిన్,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్ రిపోర్టర్,ఇసాక్, డిసిసి జిల్లా కార్యదర్శి,ఎండీ మజహర్ ప్రముఖ డాక్టర్, ల్యాబ్ షఫీ ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సాయి గాయత్రి పాఠశాల 5వ వార్షికోత్సవాలు

మునగాల మార్చి 24 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని సాయి గాయత్రి విద్యాలయం ఐదవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి సలీం షరీఫ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు తర్వాత విద్యార్థినీ విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అక్కడికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులను మరియు గ్రామ ప్రజలను ఆకర్షింప చేశాయి. పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ అరవపెల్లి శంకర్ మాట్లాడుతూ అతి తక్కువ అతి తక్కువ సమయంలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి సహకరించిన డాన్స్ మాస్టర్ గురుస్వామి ని,



ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు మరియు ఇతర బృందాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇలాగే పాఠశాలలో క్రమం తప్పకుండా అనేక రకాలైన ఆహ్లాదకరమైన కార్యక్రమాలు నిర్వహిస్తామని, మాకు మీ సహాయ సహకారాలు అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



## బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీను

నియమక పత్రం అందుకుంటున్న సముద్రాల (ఐడియా) శ్రీనివాస్.




ఆలేరు, మార్చి 24, (ప్రజాజ్యోతి): యాదాద్రి జిల్లా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఆలేరు పట్టణానికి చెందిన సముద్రాల (ఐడియా) శ్రీనివాస్ ప్రేమిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షుడు పాశం భాస్కర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థి దేశం నుంచి ఏబీవీపీ, బిజెపి యువత రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమించినందుకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేస్తూ కేంద్రంలో బిజెపి పార్టీని మూడోసారి తెచ్చేందుకు శాశ్వతుల కృషి చేస్తానని తనకు జిల్లా పరిధి ఇచ్చిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చొరవతో పాట్టిమర్రి బ్రిడ్జి 4 కోట్ల 80లక్ష వ్యయంతో పనులు వేగవంతం

రాజాపేట, మార్చి 24 (ప్రజా జ్యోతి): రాజపేట మండలంలోని కాల్వపల్లి పొట్టిమర్రి వాగుపై 4 కోట్ల 80 లక్షల రూపాయల వ్యయం తో హై లెవెల్ బ్రిడ్జి పనులను ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవతో వేగంగా సాగడం పట్ల రాజాపేట మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు . ఆదివారం జరిగే పనులను పరిశీలించారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్ , నమిలి కేదారి ,ఓబీసీ మండల అధ్యక్షుడు బోంతు సుధాకర్ , మాజీ సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ , కళ్లెం పాండు ,కాల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, గౌర బక్కయ్య , ఇంజ శ్రీ రాములు, చేర్యాల నాగయ్య, కళ్లెం గణేష్ ,కళ్ళేం యాదగిరి, బింగి రమేష్, చేర్యాల లక్ష్మయ్య ,ఇంజ దాస్, పెంట దామోదర్ ,పెంట సిద్ధులు, ఇంజ ఎల్లయ్య,ఇంజ మహేష్, బళ్ల శ్రీకాంత్, కలకుంట్ల సంపత్, ఎంపిటిసి బోద్దుల మౌనిక నాగేష్, బాలరాజు గౌడ్, గుంటీ శ్రీనివాస్, మరియు కాల్వపల్లి గ్రామ ప్రజలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్ష ఫీజులు తగ్గించాలి

విలేకరులతో మాట్లాడుతున్న బేజాడి కుమార్



ఆలేరు, మార్చి 24,(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పెంచిన టెట్ పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించాలని పి వై ఎల్ పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బెజాడి కుమార్ అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని పి వై ఎల్ పి డి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బెజాడి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల టెట్ పరీక్షలను భారీగా పెంచిందని, రాష్ట్రవ్యాప్తంగా కొన్ని లక్షల మంది నిరుద్యోగ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్), డీఎస్సీ అభ్యర్థులు ఉన్నారని అన్నారు. గతంలో టెట్ పరీక్షలకు సంబంధించి పేపర్-1 ఫీజు రూ.200, పేపర్-2 ఫీజు రూ.200 మొత్తం 400 రూపాయలు ఉండగా, ప్రస్తుతం రెండు పేపర్లు కలిపి రూ.1600 రూపాయలు భారీగా పెంచారని, ఇది టెట్టు అభ్యర్థులకు చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని అభ్యర్థులకు ఆర్థికంగా, భారీగా నష్టపోయే పరిస్థితి ఉందని, పేద, మధ్యతరగతి అభ్యర్థులు ఎక్కువగా నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణలో కొత్త ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యర్థులకు ఆర్థికంగా నష్టం జరగకుండా పెంచిన టెట్ పరీక్ష ఫీజులు వెంటనే తగ్గించి అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని, లేనియెడల అభ్యర్థులను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి చీర బోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు మంగళపల్లి శివ, ఆకుల కృష్ణ, దడిగే కృష్ణ, కొంగరి శివ, దూడల మధు తదితరులు ఉన్నారు.



## ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం

హాలియా,మార్చి24(ప్రజా జ్యోతి) : ఏకే పౌండేషన్ ఆధ్వర్యంలో ఛైర్మెన్ కట్టే బోయిన అనిల్ కుమార్ యాదవ్ హాలియా మున్సిపాలిటీ నూతన ఛైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి వైస్ ఛైర్మన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు లను ఆదివారం వారి స్వగృహంలో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.హాలియా మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పదములో నడిపించి ప్రజల మన్నన పొందాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మరగోటి రమేష్, మన్నెం కోటి,రావుల రాము యాదవ్,మేకల శివ యాదవ్,శేఖర్ గౌడ్,రావుల రాంబాబు యాదవ్, మోకరాల అంజి,సాయి తదితరులు పాల్గొన్నారు.

## పన్నెండు పడగల వెంకటేశ్వర స్వామి దేవాలయా అభివృద్ధి కమిటీ ఎన్నిక



రాజపేట మార్చి: 24(ప్రజా జ్యోతి): రాజపేట మండలం లోని పాముకుంట గ్రామంలో వెలిసిన శ్రీ 12 పడగల శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయా అభివృద్ధి కమిటీ ఆలయ పూజారి తిరుణహరి నరేష్ ఆధ్వర్యంలో పూర్ణ ప్రాణ ప్రతిష్టాపన కోసం ఏకగ్రీవంగా శివకుమార్ గౌడ్ ని అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది . నూతన అధ్యక్షుని గా ఎన్నికైన సందర్భంలో శివ కుమార్ గౌడ్ ని ఎడ్ల బాలలక్ష్మి శాలువా తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నరేష్ ,రాపోలు అమరేందర్ రెడ్డి, విశ్వాస్ రెడ్డి, పిచ్చిరెడ్డి, పుండరీకాన్ రెడ్డి ,చెక్కిళ శంకర్, గంగిశెట్టి రాజు, జన్నెపల్లి రవీందర్, జన్నెపల్లి బాలరాజు , రాములు నాయక్, రాంజీ నాయక్, ఎడ్ల బాలలక్ష్మి , రమేష్ నాయక్, రంగ నరేష్, చిక్క స్వామి, రంగ నరేష్, ఎడ్ల నరేష్ రెడ్డి , ఎడ్ల బంగారెడ్డి , గుంటి అనిల్ , నీలం సాగర్ , బాలకిషన్ , భూక్య శ్రీను, కమిటీ సభ్యులు, మహిళాలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి కనపడుట లేదు



మోతె మార్చి 24 ( ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రానికి చెందిన వల్లెపు కళమ్మ లింగయ్య దంపతుల పెద్ద కుమారుడు వల్లెపు సైదులు గత 4 రోజుల క్రితం ఇంట్లో నుంచి ఎక్కడికో వెళ్లిపోవడం జరిగిందని కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ...5 అడుగుల ఎత్తు వైట్ కలర్ చొక్కా,బ్లాక్ కలర్ పాయంట్ తో ,ఈ వ్యక్తి నలుపు రంగుతో ఉంటాడు. ఈ రకంగా ఎవరైనా కనిపిస్తే ఈ నెంబర్లకి 7569631366, 9705479053 కి సమాచారం ఇవ్వగలరు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులను పరామర్శించిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి



రామన్నపేట మార్చ్ 24 ప్రజా జ్యోతి: రామన్నపేట మండలం భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గుండాల అంజయ్యఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో నీటి ఎద్దడితో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులను పరామర్శించారు. రైతులకు ధైర్యం కల్పిస్తూ పంటలకి నష్టపరిహారంగా ఎకరానికి 30000 రూపాయలు ఆర్థిక సహాయంఅందించాలని అలాగే తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో పసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రైతులు ఇప్పు పాండు, బద్దుల కుమార్, రమేష్ సంజీవరెడ్డి, అశోక్ రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి తెల్సూరి రాములు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల జంగయ్య గౌడ్ జిల్లా కార్యదర్శులు తాటిపాముల శివకృష్ణ,కొప్పుల యాదిరెడ్డి , మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూదల భిక్షం, జిల్లా కార్యవర్గ సభ్యులు వనం అంజయ్య, దావనూరు వెంకటేశం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పల్లపు దుర్గయ్య ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, మిర్యాల రాజ్ కుమార్ ఉపాధ్యక్షులు తాటిపాముల లింగస్వామి గుంటూరు కృష్ణమాచారి బోనగిరి వెంకటేష్ మద్దపురి ఐలయ్య ఖమ్మంపాటి శివరంజన్ కార్యదర్శులు ఏనూతుల సురేష్ బాత్కనరేష్, బెజ్జంకి శివకుమార్, రావుల నరేష్, బట్టే రమేష్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి అక్కినేపల్లి సైదులు యువ మోర్చా మండల అధ్యక్షులు జంగిలి కోటిలింగం కోశాధికారులు గంగాదేవి గణేష్ఆరాపల్లి గణేష్ జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కొడారి వెంకటేశం మరియు వివిధ గ్రామాలరైతులు పాల్గొన్నారు

## సహచర ఉద్యమ నాయకుడు డాక్టరేట్ గ్రహీత అశోక్‌కి ఘనసన్మానం



రామన్నపేట మార్చి 24ప్రజా జ్యోతి: రామన్నపేట మండలంలోని బోగారం గ్రామంలో డాక్టరేట్ గ్రహీత నకరకంటి అశోకుని తెలంగాణ మలిదశ ఉద్యమం నాయకులు తమతో పాటు అంగవైకల్యం సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమంలో తన వంతు భూమిక పోషించిన మిత్రుడు కి డాక్టరేట్ రావడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య ఎండి ఇమామ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ నాతోటి ఉద్యమ సహచర నాయకులు నన్ను సన్మానించడం నాకు ఎంతో గర్వంగా ఉందని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ,గండూరి వెంకటేశ్వర్ ,మేడి మల్లేశం,మేడి నవీన్ ,మేడి మచ్చ గిరి ,ఏర్పుల సాత్విక్.తదితరులు పాల్గొన్నారు.

## నిడమనూరుకు రానున్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్,నల్లగొండ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి

నిడమనూరు,మార్చి24,(ప్రజాజ్యోతి):నిడమనూరు మండలం ముప్పారం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి, అదేవిధంగా సోమవారం మధ్యాహ్నం ఎర్రబెల్లి గ్రామంలోని శ్రీ లింగమంతుల స్వామి మాణిక్యాల దేవి కళ్యాణ మహోత్సవానికి విచ్చేయుచున్నారని నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి వెంకటరమణ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి లు సోమవారం నిడమనూరు మండలం ముప్పారం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలకు, మధ్యాహ్నం ఎర్రబెల్లి గ్రామంలోని శ్రీ లింగమంతుల స్వామి మాణిక్యాల దేవి కళ్యాణ మహోత్సవముకు హాజరవుతున్నట్లు తెలిపారు . అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, హాజరుకావాలని కోరారు.



## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య కళ్యాణం

మోతె మార్చి 24 (ప్రజాజ్యోతి): మోతె మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ పగడాల విద్యావతి వెంకటరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమ్మవారిని భక్తి శ్రద్ధలతో ప్రతి ప్రతి ఒక్కరు అమ్మవారిని కొలిచి కొబ్బరికాయలు కొట్టి బోనాలతో మొక్కులు చెల్లించుకుంటున్నారు. అనంతరం స్వామివారిని ఊరేగింపుగా కోలాటం నృత్యాలతో గ్రామంలో ఊరేగించారు. భక్తిశ్రద్ధలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. అనంతరం 2002-2003 విద్యార్థులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ఘనంగా జాతీయ కబడ్డీ క్రీడా దినోత్సవం



హాలియా,మార్చి24 (ప్రజా జ్యోతి) : హాలియా పట్టణంలోని ఆకాంక్ష ప్లేవే స్కూల్ లో ఆదివారం జాతీయ కబడ్డీ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.జాతీయ కబడ్డీ క్రీడా దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయి క్రీడాకారులైన ఎస్.కె ఆయేషా,ఎం డి అసఫా ఆవుల కార్తీక్ లను ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ యాదవ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి రాష్ట్రానికి దేశానికి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. జాతీయస్థాయి క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయస్థాయి సీనియర్ కబడ్డీ క్రీడాకారులు ఎడవల్లి రాంబాబు,చనగల ఎల్లయ్య, కాకునూరి రమేష్ గౌడ్, అనుముల మండల వ్యాయామ సంఘ అధ్యక్ష కార్యదర్శులు శివాజీ,మంగ్యా నాయక్,కోచ్ ఎండి అన్వర్, అనిల్,లింగస్వామి,సతీష్, రాము,నరేష్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆడపిల్ల వివాహానికి సహాయం చేద్దాం

కొండమల్లేపల్లి మార్చి 24 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల పరిధిలోని కేశ్య నాయక్ తండగ్రామపంచాయతీ పరిధిలోని జోగ్య నాయక్ తండకి చెందిన రమావత్ శైలజ తండ్రి రాములు,తల్లి సాల తేదీ 03/04/2024 రోజున శైలజ యొక్క వివాహాన్ని నిశ్చయించారు.శైలజ చిన్నప్పటి నుంచి మరుగుజ్జు, అంగవైకల్యంతో బాధపడుతుంది. శైలజ తండ్రి చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందులలో వాళ్ల కుటుంబం ఉంది. శైలజ తల్లి సాల రోజువారి దినసరి కూలీగా పని చేస్తూ ఐదుగురు పిల్లల కుటుంబాన్ని పోషిస్తుంది .నిరుపేద కుటుంబం అంగవైకల్యంతో బాధపడుతున్న శైలజ వివాహానికి దాతలు సహాయం చేయవలసిందిగా మనవి. ఫోన్ పే ద్వారా సహాయం చేయవలసిన వారు 89786 62076 ఈ నెంబర్ కి మీకు తోచిన సహాయం చేయగలరు .

